విదేశీ పర్యటననుంచి వచ్చిన పటాన్‌చెరు ఎమ్మెల్యే

పటాన్‌చెరు, ఫిబ్రవరి 27 : విదేశీ పర్యటనకు వెళ్లిన పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి దంపతులు స్వదేశానికి తిరిగి వచ్చారు. మంగళవారం శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయానికి వారు చేరుకోగా నియోజకవర్గ బీఆర్ఎస్ శ్రేణులు, ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే దంపతులకు ఘనస్వాగతం పలికారు.

బాల్య వివాహాలను అరికట్టాలి: కలెక్టర్

సంగారెడ్డి కలెక్టరేట్, ఫిబ్రవరి 27: కిశోర బాలికలు కౌమార దశలో ఎదుర్కొంటున్న సమస్యలపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉన్నదని కలెక్టర్ వల్లూరు క్రాంతి పేర్కొన్నారు. మంగళవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో యునిసెఫ్ ప్రతినిధుల బృందంతో కలిసి కిశోరా బాలికల సమస్యల పరిష్కార పుస్తకాలను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బాల్య వివాహాలను అరికట్టాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉన్నదన్నారు. బాల్య వివాహాలతో అనేక అనర్థాలు ఉన్నాయన్నారు. ఆరు పుస్తకాలను గ్రామానికి ఒక్కటి చొప్పున అందిస్తామన్నారు. కార్యక్రమంలో యునిసెఫ్ ఢిల్లీ సభ్యులు జైరుశ్ లిగూ, డాక్టర్ జలీం బీ టాఫస్సే, రాష్ట్ర బృందం సభ్యులు మురళి, డీడబ్ల్యూవో లలితకుమారి, సీడబ్ల్యూసీ వెంకటే శం, సీడీపీవో రేణుక, డీసీపీవో రత్నం, లింగం ఉన్నారు.

యునిసెఫ్ ప్రతినిధుల బృందంతో కలిసి పుస్తకాలను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ వల్లూరు క్రాంతి

ఇండ్ల స్థలాలు ఇవ్వాలి

జహీరాబాద్, ఫిబ్రవరి 27: అర్హులైన నిరుపేదలకు ప్రభుత్వం ఇండ్ల స్థలాలు ఇవ్వాలని సీపీఐ డివిజన్ కార్యదర్శి నర్సింహులు కోరారు. గురువారం పట్టణంలోని ఈద్గా మైదానం నుంచి ప్రధాన రోడ్డు వెంట ఆర్డీవో కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహిస్తామన్నారు. ర్యాలీలో సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ప్రకాశ్‌రావు, సీపీఐ జిల్లా కార్యదర్శి సయ్యద్ జాలాలోద్దీన్ హాజరవుతారని పేర్కొన్నారు. పేదలకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని పలుమార్లు ప్రభుత్వాన్ని కోరామన్నారు. గతంలో ఆర్డీవో, తహసీల్దార్, జిల్లా మంత్రులకు వినతిపత్రాలు ఇచ్చినా పట్టించుకోలేదని ఆరోపించారు. ప్రభుత్వం ఇండ్ల స్థలాలు ఇవ్వకపోతే ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకొని జీవిస్తామన్నారు.

సక్రమంగా నీటి సరఫరా చేయాలి

సిర్గాపూర్, ఫిబ్రవరి 27: మండల పరిధిలోని రూప్లానాయక్ తండాలో మిషన్ భగీరథ నీటిని సక్రమంగా సరఫరా చేయాలని గ్రామస్తులు మంగళవారం తెలిపారు. గ్రామంలో ఒక వీధిలో నీళ్లు సరఫరా అయితే మరో వీధిలో అసలే రావడం లేదన్నారు. పైపులైన్ జామ్‌కావడంతో ఈ సమస్య ఎదురవుతున్నదన్నారు. నీటి సరఫరాపై పంచాయతీ కార్యదర్శికి తెలిపినా పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆరోపించారు. ఉన్నతాధికారులు స్పందించి తండాలో నీటి సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

కోహీర్‌ను మున్సిపాలిటీగా చేయాలి

హైదరాబాద్, ఫిబ్రవరి 27, నమస్తే తెలంగాణ : సంగారెడ్డి జిల్లా కోహీర్ మేజర్ గ్రామ పంచాయతీని మున్సిపాలిటీగా మార్చేందుకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయాలని కోరుతూ దాఖలైన వ్యాజ్యంపై హైకోర్టు స్పందించింది. ప్రభుత్వ విధానం ఏమిటో తెలియజేయాలని కోరింది. పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని ప్రతివాదులైన మున్సిపల్ పరిపాలన శాఖ, పంచాయతీరాజ్ శాఖల ముఖ్యకార్యదర్శులు, సంగారెడ్డి కలెక్టర్, జిల్లా పంచాయతీ అధికారులకు నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను రెండు వారాలకు వాయిదా వేస్తున్నట్లు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ ఆరాధే, జస్టిస్ ఎన్వీ శ్రవణ్‌కుమార్ ధర్మాసనం మంగళవారం వెల్లడించింది. మేజర్ గ్రామ పంచాయతీ కోహీర్‌ను మున్సిపాలిటీ అప్‌గ్రేడ్ చేసేందుకు ఉత్తర్వులు ఇవ్వాలంటూ అదే ప్రాంతానికి చెందిన మహ్మద్ ముజాఫర్ హుస్సేన్ హైకోర్టును ఆశ్రయించారు.

మున్సిపాలిటీ మార్పు చేయాలంటూ కోహీర్ గ్రామ సభలో తీర్మానం చేసిందని, అందుకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని గత జనవరి 30న వినతిపత్రం సమర్పించినప్పటికీ అధికారులు చర్యలు తీసుకోలేదని పిటిషనర్ వాదన.

నేటి నుంచి ఇంటర్ పరీక్షలు

- నిమిషం ఆలస్యమైతే అనుమతి లేదు
- జిల్లాలో పరీక్ష రాయనున్న విద్యార్థులు 36,153 మంది
- ఏర్పాట్లు పూర్తి చేసిన ఇంటర్ విద్యాశాఖ

ఏర్పాట్లను పరిశీలిస్తున్న జిల్లా ఇంటర్మీడియట్ అధికారి గోవిందరామ్

సంగారెడ్డి కలెక్టరేట్, ఫిబ్రవరి 27: ఇంటర్మీడియట్ పరీక్షలు బుధవారం నుంచి ప్రారంభంకానున్న నేపథ్యంలో అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణకు జిల్లాలో 52 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయగా, ఆయా కేంద్రాల్లో మొత్తం 36,153మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. అందులో 17,665మంది మొదటి సంవత్సరం విద్యార్థులు ఉండగా, 18,488మంది ద్వితీయ సంవత్సరం విద్యార్థులు ఉన్నారు. ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు పరీక్ష జరగనున్నది. ప్రశ్నాపత్రాలను భద్రపర్చేందుకు 17 పోలీసుస్టేషన్లను గుర్తించారు. పరీక్షాకేంద్రం లోకి మొబైల్స్, వాచ్, ఎలక్ట్రానిక్ వస్తువులను అనుమతించమని అధికారులు స్పష్టం చేశారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయనున్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని పలు పరీక్షాకేంద్రాలను జిల్లా ఇంటర్మీడియట్ అధికారి గోవిందరామ్ సందర్శించారు. పరీక్షాకేంద్రాల్లో ఏర్పాట్లను పరిశీలించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన అన్ని మౌలిక వసతులు కల్పించామన్నారు. విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని, నిమిషం ఆలస్యమైనా అనుమతించమన్నారు.

నిర్భయంగా ఇంటర్ పరీక్షలు రాయాలి

న్యాల్‌కల్, ఫిబ్రవరి 27: విద్యార్థులు ఇంటర్ పరీక్షలను నిర్భయంగా, స్వేచ్ఛగా రాయాలని హడ్నూర్, న్యాల్‌కల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాళ్లు అశోక్, మహేశ్ అన్నారు. మంగళవారం న్యాల్‌కల్, హడ్నూర్ గ్రామాల్లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో అధికారులతో కలిసి ఏర్పాట్లను పరిశీలించా రు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బుధవారం నుంచి మార్చి 14 వరకు పరీక్షలు జరుగుతాయన్నారు. న్యాల్‌కల్‌లో 684, హడ్నూర్‌లో 341 మంది ప్రథమ, ద్వితీయ సంవత్సరాలకు చెందిన విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారన్నారు. పరీక్ష కేంద్రాల్లోవిద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుం డా చర్యలు తీసుకున్నామన్నారు. సమయాని కి ముందే విద్యార్థులు కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. ఆయా కేంద్రాల పరిధి లో 144 సెక్షన్ అమలులో ఉంటుందని హడ్నూ ర్ ఎస్ఐ రామానాయుడు తెలిపారు.

శివాలయానికి విరాళం

జిన్నారం, ఫిబ్రవరి 27: జిన్నారంలో నిర్మిస్తున్న శివాలయానికి భక్తులు విరాళాలు అందిస్తున్నారు. జిన్నారం గ్రామానికి చెందిన వంగేటి రాజిరెడ్డి, వంగేటి ప్రతాప్‌రెడ్డి బ్రదర్స్ ఆలయ నిర్మాణానికి మంగళవారం రూ. 50వేలు నగదును ఆలయ కమిటీ చైర్మన్ అంతిరెడి శ్రీనివాస్‌రెడ్డికి అందజేశారు. హైందవ ధర్మం కోసం తమవంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. పెద్దమ్మ గూడెం గ్రామానికి చెందిన ఎల్లన్నగారి వెంకటేశ్ రూ.25వేలు అందజేశారు. వీరితోపాటు బండి భాస్కర్ సెంట్రింగ్ సహకారం, మందగిరి రూ.5వేలు అందజేశారు. కార్యక్రమంలో శివస్వాములు బుక్క శ్రీకాత్, ఫణిభూషణ్, రాజుగౌడ్, రాజేందర్‌రెడ్డి, బ్రహ్మేందర్, భాస్కర్, గోపిగౌడ్, మహేందర్‌గౌడ్, నీలం నర్సింహులు పాల్గొన్నారు.

ఆలయ వార్షికోత్సవం

సంగారెడ్డి, ఫిబ్రవరి 27: పట్టణ శివారులోని వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయ చతుర్థి వార్షికోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. మూడు రోజులపాటు ఆలయంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆలయ కమిటీ అధ్యక్షుడు తోపాజీ అనంతకిషన్ తెలిపారు. మంగళవారం వాసవీమాతకు ప్రత్యేక పూజలతోపాటు గణపతి పూజ, హోమం నిర్వహించారు. అమ్మవారి నామ స్మరణతో ఆలయ ప్రాంగణం మారుమోగింది. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, మహిళాలు భారీగా తరలివచ్చారు.

వాసవీమాతకు ప్రత్యేక పూజలు చేస్తున్న భక్తులు, మహిళలు

కుంట ధ్వంసంపై సీరియస్

జిన్నారం, ఫిబ్రవరి 27 : జిన్నారం మండలం ఊట్ల శివారులో దొంగసరాని కుంట ధ్వంసంపై కలెక్టర్ సీరియస్ అయ్యారు. దొంగసరాని కుంట పూడ్చివేత, కట్టను ధ్వంసంతోపాటు ప్రభుత్వ, అసైన్డ్ భూములను ఆక్రమించి ఫామ్ ల్యాండ్‌కు రోడ్డు వేయడంపై మంగళవారం దినపత్రికలో 'కబ్జాలో దొంగసరాని కుంట' ప్రభుత్వ, అసైన్డ్ భూమిని ఆక్రమించి రోడ్డు శీర్షికతో కథనం ప్రచురితమైంది. దీంతో జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి స్పందించారు. కుంట ధ్వంసంపై అధికారులను ఆరా తీశారు. ఈ ఘటనపై పూర్తి విచారణ చేపట్టాలని రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులకు ఆదేశాలిచ్చారు.

ఆన్‌లైన్‌లో ప్రావిడెంట్ ఫండ్ సేవలు

విరమణ చేసిన గీతం ఉద్యోగులకు పింఛన్ ధ్రువపత్రాలను అందజేస్తున్న పీఎఫ్ కమిషనర్ విశాల్‌అగర్వాల్

పటాన్‌చెరు, ఫిబ్రవరి 27: ఆన్‌లైన్‌లోనే ప్రావిడెంట్ ఫండ్ సేవలు లభిస్తాయని పటాన్‌చెరు ప్రాంతీయ ప్రావిడెంట్ ఫండ్ కమిషనర్ విశాల్‌అగర్వాల్ అన్నారు. మంగళవారం రుద్రారంలోని గీతం విశ్వవిద్యాలయంలో ప్రాంతీయ ప్రావిడెంట్ ఫండ్ కమిషనర్‌పాటు ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి సిద్ధిరాజు, అకౌంట్స్‌అధికారి మనోజ్ గీతం అధ్యాపకులు, సిబ్బందితో ముఖాముఖి నిర్వహించారు. ఫిర్యాదుల పరిష్కారం, సమాచార మార్పిడి, అవగాహన కోసం కార్యక్రమం నిర్వహిస్తున్నామని విశాల్‌అగర్వాల్ తెలిపారు. భవిష్యనిధి సభ్యులు పీఎఫ్ అకౌంట్‌ను ఆధార్, పాన్‌కార్డులతో అనుసంధానం చేసుకుంటే ఆన్‌లైన్‌లో ఎంతమొత్తం నిల్వ ఉంది, నెలవారీ పీఎఫ్ జమ, ఈ నామినేషన్ వంటి పనులన్నింటినీ మొబైల్ ఫోన్‌లోనే చేసుకోవచ్చన్నారు. పీఎఫ్ కార్యాలయానికి రాకుండానే స్మార్ట్‌ఫోన్‌లో పనులు పూర్తి చేసుకోచ్చన్నారు. ప్రయాస్ పథకం కింద దరఖాస్తు చేసిన ఉద్యోగులకు రిటైర్ అయిన రోజు నుంచే పెన్షన్ పొందే వీలు కల్పిస్తున్నామన్నారు.

గతేడాది జనవరి నుంచి ప్రతినెలా 27న నిధి ఆప్‌కే నిఖత్ పేరిట కార్యక్రమాలు నిర్వహించి సమస్యలను పరిష్కరిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా ఉద్యోగ విరమణ చేసి నవారికి పింఛన్ సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ ఆర్ వర్మ, సిబ్బంది పాల్గొన్నారు.

చక్రియాల్‌లో జపాన్ అధికారుల బృందం పర్యటన

చౌటకూర్, ఫిబ్రవరి 27: మండలంలోని చక్రియాల గ్రామంలో ఐఐటీ కంది సౌజన్యంతో జపాన్ అధికారుల బృందం మంగళవారం పర్యటించింది. గ్రామంలో రైతులు వ్యవసాయం చేస్తున్న తీరుతెన్నులను అడిగి తెలుసుకున్నారు. సేద్యంలో నెలకొంటున్న ఇబ్బందులు, పంటల దిగుబడులు, మార్కెటింగ్ తదితర అంశాలను రైతలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో పర్యటిస్తూ సేద్యానికి ఉపయోగిస్తున్న వ్యవసాయ పరికరాలను పరిశీలంచి, వాటి పనితీరుపై చర్చించారు. పంచాయతీ కార్యాలయంలో రైతులతో సమావేశమై పలు అంశాలపై మాట్లాడారు. గ్రామాన్ని సందర్శించిన బృందంలో జపాన్ సుజూకీ కంపెనీకి చెందిన రమ, వుకీ, కియా, మాథ్యూ, లియోక్త, అకిర, కిరోజు, సతోరా ఉన్నారు. వారివెంట ఏవో చైతన్య, ఏఈవో మనిషా, రైతులు తుంగె మల్లేశం, రోళ్ల పాటి మల్లేశం, గాజుల సుభాశ్‌బాబు, మన్నె నర్సింహులు, అమీరోద్దీన్, నీరుడు లక్ష్మీనారాయణ తదితరులున్నారు.

చక్రియాల్‌లో రైతులతో సమావేశమైన జపాన్ అధికారుల బృందం

ఎంపీపీ ఎన్నిక సజావుగా జరగాలి

రాయికోడ్, ఫిబ్రవరి 27: రాయికోడ్ ఎంపీపీ అధ్యక్ష ఎన్నికను సజావుగా నిర్వహిస్తామని జిల్లా పరిషత్ సీఈవో జానకిరెడ్డి తెలిపారు. మంగళవారం రాయికోడ్ ఎంపీడీవో కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ గతంలో ఎంపీపీగా విధులు నిర్వహించిన వెంకట్ రావుపాటిల్ మృతి చెందడంతో ఉపాధ్యక్షులైన హస్నాబాద్ ఎంపీటీసీ మమతాశోక్‌కు ఇన్‌చార్జి బాధ్యతలు అప్పజెప్పామన్నారు. బుధవారం నిర్వహించే ఎంపీపీ ఎన్నికకు మండలంలోని అన్ని గ్రామాల ఎంపీటీసీలు హాజరుకావాలన్నారు. ఎంపీపీ ఎన్నికను సజావుగా జరిపించాలని ఎంపీడీవో షరీఫ్‌కు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం సీఈవోను సిబ్బంది ఘనంగా సన్మానించారు. సమావేశంలో ఎంపీపీ సూపరింటెండెంట్ ప్రభాకర్‌రెడ్డి, సిబ్బంది రమేశ్, విష్ణువర్ధన్, రామకృష్ణ, శ్యామ్, శ్రీనివాస్ ఉన్నారు.

ఎంపీడీవో కార్యాలయంలో మాట్లాడుతున్న జిల్లా పరిషత్ సీఈవో జానకిరెడ్డి

వైర్లు తగిలి డ్రైవర్ మృతి

గుమ్మడిదల, ఫిబ్రవరి 27: లోడుతో ఉన్న లారీలో ఇటుకలను దింపే ప్రయత్నంలో కరెంటు వైర్లు తగిలి ప్రమాదవశాత్తు లారీ డ్రైవర్ మృతి చెందిన ఘటన గుమ్మడిదల పోలీస్‌స్టేషన్ పరిధిలోని అన్నారం గ్రామంలో చోటుచేసుకుంది. గుమ్మడిదల ఎస్సై కథనం ప్రకారం.. ఈనెల 24న అన్నారం గ్రామ శివారులోని ఇటుక బట్టీ వద్ద అన్‌లోడ్ చేయడానికి లారీ డ్రైవర్ వసీం అక్రం (30) లారీ ఎక్కి తాడు విప్పుతుండగా ప్రమాదవశాత్తు కరెంటు వైర్లు తగిలి క్యాబిన్ పైనే మృతి చెందాడు. లారీ రెండోడ్రైవర్ ఆ స్మాల్ మాలిక్ ఫోన్ చేసి మృతుడి బామ్మర్ది మూర్తుజాకు సమాచారం అందించాడు. వసీం అక్రం మృతిపై ఎలాం టి అనుమానాలు లేవని పోలీసులకు తెలిపారు. మృతుడి బామ్మర్ది మూర్తుజా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

ప్రకృతి సేద్యంపై రైతులు దృష్టిపెట్టాలి

సంగారెడ్డి, ఫిబ్రవరి 27: రైతులు ప్రకృతి సేద్యంపై దృష్టి పెట్టాలని జిల్లా వ్యవసాయాధికారి నరసింహారావు అన్నారు. మంగళవారం జలశక్తి మంత్రిత్వశాఖ నిధులతో జిల్లా వ్యవసాయ విస్తరణ అధికారు(ఏఈవో)లకు నీటి సంరక్షణ యాజమాన్యంపై రెండు రోజుల శిక్షణ నిర్వహించారు.

పట్టణ పరిధిలోని పోతిరెడ్డిపల్లి రైతువేదికలో నిర్వహించిన శిక్షణకు హాజరైన అధికారులకు వ్యవసాయాధికారి సర్టిఫికెట్లు అందజేశారు. అనంతరం మాట్లాడుతూ సాగునీటి ఆధారం లేకుండా పంటలు సాగు చేసే పద్ధతులతో అధికంగా దిగుబడులు సాధించే అవకావం ఉన్నదన్నారు. రోజురోజు కూ వాతావరణంలో సంభవిస్తున్న మార్పుల ఆధారంగా పంటలు వేసుకుంటే కొంత మేర లాభం వచ్చే అవకాశాలు ఉన్నాయన్నారు. శిక్షణలో వాలంటరి డైరెక్టర్ నాగేందర్, ఈఈ నాగేశ్వర్‌రెడ్డి, సహాయ వ్యవసాయ సంచాలకులు సునీత, ఏడీఏ మనోహర, ఏవో ప్రసాద్, స్వాతి, వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

శిక్షణలో పాల్గొన్న ఏఈవోలకు సర్టిఫికెట్లు అందజేసిన జిల్లా వ్యవసాయాధికారి

దొంగల బీభత్సం

గుమ్మడిదల, ఫిబ్రవరి 27 : మండలంలోని కానుకుంట గ్రామానికి చెందిన పోత రాజు భాస్కర్ ఇంట్లో దొంగలు పడ్డారు. మంగళవారం మధ్యాహ్న సమయంలో ఇంట్లో ఎవరూలేని సమయంలో దొంగలు ఇంట్లో చొరపడి బీరువా పగలగొట్టి బంగారు నగలు ఎత్తుకెళ్లారు. దేవుడి గదిలో గల్లా పెట్టెను పగులగొట్టి డబ్బులు ఎత్తుకెళ్లారు. దొంగలుపడిన విషయాన్ని గ్రహించిన బాధితుడు గ్రామపెద్దలతో చెప్పారు. సర్పంచ్, ఎంపీటీసీతో కలిసి బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశా రు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

బీరువా పగులగొట్టి నగలు ఎత్తుకెళ్లిన దొంగలు

ఎమ్మెల్యేను కలిసిన తాసీల్దార్

సంగారెడ్డి, ఫిబ్రవరి 27: సంగారెడ్డి తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన దేవాదాస్ ఎమ్మెల్యే చింతా ప్రభాకర్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేను కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల నుంచి అందిన ఫిర్యాదులను పరిష్కరించాలని, అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు.

IN THE COURT OF THE HON'BLE III ADDL JUNIOR CIVIL JUDGE, MEDCHAL MALKAJGIRI, AT: ATHVELLI
I.A.No. 348 OF 2022
O.S.No. 867 OF 2022
Between:
Vijaya Laxmi Morlawar
...Petitioner/Plaintiff
AND
G Ravinder Rao
...Respondent/Defendant
To:
G. Ravinder Rao S/o: G Venkat Rao Aged about: 60 years, occ: Business, R/o: H. No. 646, LIG Bharathi Nagar, Ramachandra Puram, Sangareddy Dist. (Sole Respondent)
The above named Plaintiffs had filed the above IA. No. 348 of 2022 IN O.S. No. 867 of 2022 on the file of the Hon'ble III Addl Junior Civil Judge, Medchal Malkajgiri, At: Athvelli, The said IA. No. 348 of 2022 IN O.S. No. 867 of 2022 is posted to 14-03-2024 for your appearance, before the said Hon'ble Court either in person or through an Advocate at 10-30 A.M. failing which the matter will be decided ex-parte.
(By order of the Court)
M/S. NAGA ANIL KUMAR, P.S. TEJAS
ADVOCATES FOR PLAINTIFF
(O): Flat No. 214, Lingapur House, Himayathnagar, Hyderabad-29, TS.
Cell: 9849240738, 8885264330

IN THE COURT OF THE HON'BLE III ADDL JUNIOR CIVIL JUDGE, MEDCHAL MALKAJGIRI, AT: ATHVELLI
O.S.No. 867 OF 2022
Between:
Vijaya Laxmi Morlawar ...Plaintiff
AND
G Ravinder Rao ...Defendant
To:
G. Ravinder Rao S/o: G Venkat Rao Aged about: 60 years, occ: Business, R/o: H. No. 646, LIG Bharathi Nagar, Ramachandra Puram, Sangareddy Dist. (Sole Defendant)
The above named Plaintiffs had filed the above Suit O.S. No. 867 of 2022 on the file of the Hon'ble III Addl Junior Civil Judge, Medchal Malkajgiri, At: Athvelli, The said suit O.S. No. 867 of 2022 is posted to 14-03-2024 for your appearance, before the said Hon'ble Court either in person or through an Advocate at 10-30 A.M. failing which the matter will be decided ex-parte.
(By order of the Court)
M/S. NAGA ANIL KUMAR, P.S. TEJAS
ADVOCATES FOR PLAINTIFF
(O): Flat No. 214, Lingapur House, Himayathnagar, Hyderabad-29, TS.
Cell: 9849240738, 8885264330

అదనపు శానిటరీ ఇన్‌స్పెక్టర్‌పై ఫిర్యాదు

సంగారెడ్డి, ఫిబ్రవరి 27: మున్సిపాలిటీలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులను అక్రమంగా తొలిగించి, వారిస్థానంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ విజయబాబు కుటుంబసభ్యులకు ఉద్యోగం ఇవ్వడం అన్యాయమని సీఐటీయూ జిల్లా సహాయకార్యదర్శి యాదగిరి ఆరోపించారు. మంగళవారం మున్సిపల్ కమిషనర్ ప్రసాద్‌చౌహాన్‌కు అదనపు శానిటరీ ఇన్‌స్పెక్టర్‌పై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా యాదగిరి మాట్లాడుతూ అదనపు శానిటరీ ఇన్‌స్పెక్టర్ విజయబాబు కుటుంబసభ్యులను కార్మికులుగా చేర్చుకుని తొలిగించిన కార్మికులకు అన్యాయం చేస్తున్నారని విమర్శించారు.

అధికారులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ మున్సిపాలిటీలో పాలనను పట్టించుకోవడంలేదన్నారు. అక్రమంగా తొలిగించిన కార్మికుల కు టుంబసభ్యులు రోడ్డుపాలయ్యారని, వారం రోజులుగా పోరాటం చేస్తున్నా ప్రభుత్వం అధికారిపై చర్యలు తీసుకోవడం లేదన్నారు. కమిషనర్‌కు వినతిపత్రం ఇచ్చిన వారిలో మున్సిపల్ యూనియన్ నాయకులు సువర్ణ, రాజు, మల్లేశం, శివ, పాండు, వేణు, ప్రభువు, కిరణ్, అనిల్, గణేశ్, రాజు, సురేశ్, శ్రీనివాస్ ఉన్నారు.

అదనపు శానిటరీ ఇన్‌స్పెక్టర్‌పై కమిషనర్‌కు ఫిర్యాదు చేస్తున్న కార్మికులు

‘తారా’ అధ్యాపకురాలికి పురస్కారం

సంగారెడ్డి కలెక్టరేట్, ఫిబ్రవరి 27: తారా ప్రభుత్వ డిగ్రీ, పీజీ అటానమస్ కళాశాల వృక్ష శాస్త్ర విభాగాధిపతి, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ విజయకు జాతీయస్థాయి భారత్ సమ్మాన్ విధి పురస్కారం లభించింది.

ఇటీవల ఢిల్లీలో జరిగిన భారత్ సమ్మాన్ అవార్డుల ప్ర దానోత్సవంలో పురస్కారం అందుకున్న విజయను మంగళవారం ప్రిన్సిపాల్ డాక్టర్ కేఎస్ఎస్ రత్నప్రసాద్, అధ్యాపకులు అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యారంగం, సామాజిక సేవాకార్యక్రమాల్లో పాల్గొన్నందుకు ఇనిస్టిట్యూట్ ఫర్ సోషల్ రిఫార్మ్స్ అండ్ హయ్యర్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో అవార్డును ప్రదానం చేశారని చెప్పారు.

ఢిల్లీ విధాన సభలో జరిగిన కార్యక్రమంలో స్పీకర్ రాంనివాస్ గోయల్ జాతీయస్థాయి పురస్కారం అందుకున్నారని చెప్పారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాళ్లు, అధ్యాపకులు పాల్గొన్నారు.

విజయకు అభినందనలు తెలియజేస్తున్న ప్రిన్సిపాల్ డాక్టర్ కేఎస్ఎస్ రత్నప్రసాద్

ఉర్సులో అలరించిన కుస్తీ పోటీలు

న్యాల్‌కల్, ఫిబ్రవరి 27: మండలంలోని డప్పూర్ గ్రామ శివారులోని సాహెబ్ రెహమతుల్లా ఉర్సుకు భక్తులు భారీగా తరలివచ్చి దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మంగళవారం దర్గా సమీపంలో అంతర్రాష్ట్ర కుస్తీపోటీలు నిర్వహించారు. పోటీల్లో మన రాష్ట్రం తోపాటు కర్ణాటక, మహారాష్ట్రకు చెందిన మల్లయోధులు తలపడ్డారు. ఫైనల్లో కర్ణాటకలోని గడికుసునూర్‌కు చెందిన మల్లయోధుడు అయూబ్ 11తులాల వెండి కడియాన్ని దక్కించుకున్నాడు. అనంతరం దర్గాలో నిర్వహించిన ఖవ్వాలి భక్తులకు ఆకట్టుకుంది. కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు రవీందర్, మండల సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షుడు రవికుమార్, పంచాయతీ కార్యదర్శి జైసింగ్‌రాథోడ్, ఉర్సు ఉత్సవ కమిటీ అధ్యక్షుడు జమీరోద్దీన్, కమిటీ సభ్యులు షేక్ హైమద్, కుతుబోద్దీన్, కిరణ్‌గౌడ్, విఠల్‌రెడ్డి, నర్సింహులు, విఠల్‌గౌడ్, జైపాల్‌రెడ్డి, దీపక్, రాజు పాల్గొన్నారు.

విజేతకు వెండి కడియాన్ని అందజేస్తున్న మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు రవీందర్, కమిటీ అధ్యక్షుడు జమీరోద్దీన్

భారతీనగర్‌లో బస్తీదర్శన్

రామచంద్రాపురం, ఫిబ్రవరి 27: ప్రజా సమస్యల పరిష్కారం కోసం డివిజన్‌లోని పలు కాలనీల్లో బస్తీ దర్శన్ నిర్వహించామని కార్పొరేటర్ సింధూఆదర్శ్‌రెడ్డి అన్నారు. మంగళవారం డివిజన్‌లోని ఫెన్సింగ్ ఏరియా, బీడీఎల్ కాలనీ, విద్యుత్‌నగర్‌లో అధికారులతో కలిసి కార్పొరేటర్ పర్యటించారు. ఆయా కాలనీల్లో ఉన్న సమస్యలపై ఆరా తీశారు. ఫెన్సింగ్ ఏరియాలో తాగునీటి సమస్యలు ఉన్నాయని బస్తీవాసులు కార్పొరేటర్ దృష్టికి తీసుకొచ్చారు.

బీడీఎల్ కాలనీలో అంతర్గత డ్రైనేజీ పైప్‌లైన్ పనులను త్వరగా ప్రారంభించాలని కోరారు. విద్యుత్‌నగర్ రోడ్డు నంబర్ 14లో తాగునీటి సమస్యలు ఉన్నాయని, బోర్‌వెల్‌ను రిపేర్ చేయించాలని స్థానికులు తెలిపారు. దీనికి స్పందించిన కార్పొరేటర్ తమ దృష్టికి వచ్చిన ప్రతి సమస్యనూ పరిష్కరిస్తామని తెలిపారు. కార్యక్రమంలో జలమండలి జీఎం రాజశేఖర్, డీజీఎం శివకృష్ణ, ఏఈ జనార్దన్ ఉన్నారు.

ప్రభుత్వ అనుమతితోనే కొనసాగుతున్న పాఠశాల

కొండాపూర్, ఫిబ్రవరి 27: ప్రభుత్వ అనుమతితోనే సంయుక్త పాఠశాల కొనసాగుతోందని పాఠశాల డైరెక్టర్ రితేశ్‌గౌడ్ పేర్కొన్నారు. మంగళవారం మల్కాపూర్ శివారులోని పాఠశాలలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ అనుమతితోనే పాఠశాల నడుస్తోందని, విద్యార్థుల తల్లిదండ్రులను తప్పుదోవ పట్టించేందుకు కొంతమంది పనిగట్టుకుని పాఠశాలపై తప్పుడు ప్రచారం చేస్